

# ఘనంగా దర్గా ఉరుసు

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# వైభవంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు

- కన్నుల పండుగగా వాసవిమాతకు పంచామృతాభిషేకం
- అమ్మవారి గుడి ఉత్సవంలో పాల్గొన్న పలువురు భక్తులు



## నారా చంద్రబాబునాయుడును కలిసిన రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి అర్బన్, మే 18, ప్రభాతవార్త: హైదరాబాదులో తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా తెదేపా రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిశారు. అనంతరం రాయచోటి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సరళి గురించి ఆయనకు వివరించారు. మండిపల్లి మాట్లాడుతూ జూన్ 4వ తేదీ వెలువడే ఫలితాలలో రాయచోటిలో తెదేపా గెలవబోతోందన్నారు. రాయచోటిలో తెదేపా జెండా ఎగురవేసి చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది తెదేపా అని కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎలా ముందుకెళ్లాలని పలు సూచనలు, సలహాలు చేశారని తెలిపారు.

## అశేషజనవాహిని మధ్య బ్రహ్మ రథోత్సవం

### :బ్రహ్మ రథోత్సవంలో అడిషనల్ ఎస్పీ, డిఎస్పీ, ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్





బ్రహ్మంగారిమఠం , మే 18 ప్రభాతవార్త :
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 5వ రోజు శనివారం అశేషజనవాహిణి మధ్య బ్రహ్మ రథోత్సవానికి పూర్వపు మఠాధిపతి కుమారుడు వెంకటేశ్వరస్వామి, వీరభద్రస్వామి, వీరంబొట్లయ్యస్వామి, దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ ఈశ్వరిదేవిమఠం పీఠాధిపతి శ్రీ శివకుమార్ స్వామి బ్రహ్మరథానికి పూజలు నిర్వహించిన అనంతరం ముందుకు కదిలించామని ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ తెలిపారు. ఈ బ్రహ్మరథోత్సవానికి ఉభయ తెలుగు రాష్ట్రాలే కాకుండా కర్ణాటక , తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. కడప అడిషనల్ ఎస్పీ సుధాకర్, బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ యదుభూషణ్‌రెడ్డి ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో వివిధ మండలాలనుంచి ఎస్ఐలు, పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోరథోత్సవానికి వచ్చిన భక్తులకు కులాల వారీగా ఉన్న అన్నదాన సత్రాలే కాకుండా ఎంతోమంది బక్తులు టెంట్లు వేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏఆర్పఉ చేసి భక్తుల ఆకలి తీర్చారు . ఫిట్ శంకర్ బాలాజీ మజ్జిగ, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది.



## కడప టుటౌన్ పరిధిలోని గౌస్‌నగర్ ఘటనపై ఎస్పీ సీరియస్



- నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న నేపథ్యంతో
- సీఐ, ఐదుగురు ఎస్ఐలకు ఛార్జ్‌మెమోలు జారీ
- అందరిపై శాఖాపరమైన విచారణకు ఆదేశం

కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:
ఇటీవల జరిగిన ఎన్నికల నేపథ్యంలో కడపనగరం టుటౌన్ పరిధిలోని గౌస్‌నగర్‌లో చోటు చేసుకున్న ఘటనపై ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సీరియస్ అయ్యారు. ఈ నెల 13న జరిగిన పోలింగ్ సందర్భంగా గౌస్‌నగర్‌లో వైకాపా, తెదేపా నాయకులు పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో అక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ మరో ఐదుగురు ఎస్సైలు నిర్లక్ష్యం వహించారన్న సమాచారంతో ఆయన వారికి ఛార్జ్‌మెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఛార్జ్‌మెమోలు జారీ చేసిన వారిలో స్థానిక వన్‌టౌన్ సీఐతో పాటు ఎస్సై, తాలూకా ఎస్సై టుటౌన్‌లో ఇరువురు ఎస్సైలు మరో ఎస్సై కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వీరందరికి ఛార్జి మెమోలు జారీ చేయడంతో పాటు అందరిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. విచారణ తరువాత వీరిపై ఆయన చర్యలకు ఉపక్రమించే అవకాశం మెండుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గౌస్‌నగర్‌లో పోలింగ్ జరిగిన రోజున అధికార వైకాపాకు చెందిన నాయకులు దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో తెదేపాకు చెందిన కొందరు నాయకులు అక్కడికి వెళ్లి బూతు వద్ద ఘర్షణ పడ్డారు. ఇరువర్గాలు ఓ దశలో ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోవడంతో భయానక వాతావరణం నెలకొంది. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ మహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐ మరికొంత మంది కడప టౌన్ పరిధిలోని ఎస్సైలు బందోబస్తువిధులు నిర్వహించారు. ఆ సమయంలో సీఐతో పాటు ఎస్సైలు ఏకపక్షంగా వ్యవహరించడంతో పాటు విధులు నిర్వర్తించారన్న సమాచారంతో ఎస్పీ సీరియస్ కావడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

పులివెందుల, మే 18, ప్రభాతవార్త
శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల సబ్‌డివిజన్ పరిధిలో హింసాత్మక చర్యలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు.



## రైతులకు సబ్సిడీ వేరుశనగ, ఎరువులు పంపిణీ

జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

## వస్త్ర దుకాణంలోకి దూసుకెళ్లిన లారి తప్పిన పెను ప్రమాదం





ముద్దనూరు, మే 18, ప్రభాతవార్త:
దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి లారీ సిమెంట్ లోడ్‌తో కదిరికి వెలుతుండగా జమ్మలమడుగు-ముద్దనూరు ఘాట్ రోడ్డులో బ్రేక్ ఫెయిల్‌అయి అతివేగం కారణంగా అదుపు చేయలేక స్థానిక రైల్వే గేట్‌ను ఢీ కొని అనంతరం పట్టణంలోని వస్త్ర దుకాణం ఇంటిలోకి దూసుకెళ్లిన ఘటన శుక్రవారం శనివారంరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో జమ్మలమడుగు పట్టణం మోరగుడి గ్రామానికి చెందిన రాయల బాషా అక్కడికక్కడే మృతి చెందారు. లారీ ముందు భాగం ఇంటిపై కప్పు కింద ఇరుక్కుపోవడం వలన మృతదేహాన్ని పోలీసులు అతికష్టం మీద బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికితరలించినట్లు సీఐ తెలిపారు. ఈ ఘటనలో ఇంటి యజమానులు రెండు ఇళ్లు సుమారు 15లక్షల మేర ఆస్థి నష్టం జరిగిందన్నారు. ఇలా లారీ ఇంటిలోకి దూసుకెళ్లడం ఇదిమూడో ఘటన అని ఇంటి యజమాని వాపోయారు. ఇంటి బయట ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపైకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ దస్తగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైనుద్దీన్ పాల్గొన్నారు.

## తెలిసి చేస్తే శిక్ష.. తెలియకుండా చేస్తే తప్పు..

- ఘర్షనలు చేయొద్దు,
ప్రోత్సహించొద్దు
- ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్



## ఓట్ల లెక్కింపు దృష్ట్యా 144 సెక్షన్ అమలు..!

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
- 18-05-2024 నుండి 04-06-2024 వరకు ఆంక్షలు



కడప, మే 18, ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు.. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా.. కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
2024 ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం జిల్లా కేంద్రంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఏవిఎంలను మూడంచెల భద్రత నడుమ అత్యంత జాగ్రత్తగా భద్రపరచడమైనది. ప్రత్యేక బలగాలతో.. 24/7 గంటల ప్రత్యేక నిఘాలో ఉంచడమైనది. కాగా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నేపథ్యంలో.. కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు మరియు ప్రశాంతతకు భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సహేతుకమైన ఆంక్షలను అమలు చేయడం అత్యవసరం అయిందన్నారు.అందులో భాగంగానే కౌంటింగ్ కేంద్రాని (మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ)కి 200 మీటర్ల రేడియస్ పరిధిలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్- 1973లోని 144 సెక్షన్ అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ నెల 18వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు 144 సెక్షన్ ఆంక్షలు అమలులో ఉంటాయని, ఈ ఉత్తర్వును ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా.. సెక్షన్ 188 నిబంధనల ప్రకారం శిక్షార్హులే అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల పరిశీలన

- 24/7 మూడంచల భద్రత.. కేంద్ర బలగాలు పహారా
- సీసీ కెమెరాల చిత్రీకరణ, ఈవీఎంల భద్రతపై సమీక్ష
- స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు భవనాలు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

కడప క్రైం, మే 18, ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఈవీఎం బాక్స్‌లను జిల్లా కేంద్రంలోని రిమ్స్ పీఎస్ పరిధిలో గల మౌలానా ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసీ గణేష్‌కుమార్‌తో కలిసి సంయుక్తంగా పరిశీలించి సమీక్ష నిర్వహించారు. అనంతరం స్ట్రాంగ్ రూంలో భద్రతా, కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద 144 సెక్షన్ కౌంటింగ్ ముగిసే వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఆదేశాల మేరకు జిల్లా ప్రజలందరూ ఎటువంటి ఉల్లంఘటనలకు పాల్పడకుండా జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కాపఎస్పీ కృష్ణారావు, కడప డీఎస్పీ షరీఫ్, ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, రిమ్స్ సీఐ రామచంద్ర, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వెయ్యినూతుల కోనలో ఉత్సవాలకు ఏర్పాట్లు



పెండ్లిమర్రి, మే 18, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలంలోని చిన్నదాసుల సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 22 నుంచి 24 వరకు జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త హరిప్రసాద్ తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ ఇయర్ పాటలు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కోనేరులో రోడ్డుకు ఇరువైపులా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లుచేశామన్నారు.సోమవారందర్శించేందుకుఅధికసంఖ్యలో భక్తులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

బద్వేలు అర్బన్ , మే 18 ప్రభాతవార్త :
అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆదివారం అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజాతో పాటు పలువురు కమిటి సభ్యులు శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ బద్వేలులో వాసవిమాత జయంతి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించడం సంతోషకరమన్నారు.ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొంతంశెట్టి జయకుమార్, తుమ్మలపెంట షధాకర్ ,మెంటా నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మధు, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు, మునగా గోవిందు, రమణతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వాసవీ మాత జయంతి



చిట్వేలి, మే 18, ప్రభాతవార్త:
చిట్వేలి గ్రామంలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్యులు శ్రీ వాసవీ మాత జయంతిని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం చేపట్టిన కుంకుమార్చన కార్యక్రమంలో పెద్దఎత్తున సామూహికంగా మహిళలు పాల్గొన్నారు. భక్తులకు ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలు అందించారు.

## చిట్వేలిలో ఓ మోస్తరు వర్షం



చిట్వేలి, మే 18, ప్రభాతవార్త: తీవ్రమైన ఎండలతో, వడగాలులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న చిట్వేలి మండల ప్రజలను శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం పలకరించింది. సాయంత్రం 5.30 గంటలకు మొదలైన ఈ వర్షం అరగంట పాటు ఎడతెరపి లేకుండా భారీగా కురిసింది. ఈ వర్షపాతం 30 మి.మీ మేరా ఉండవచ్చని అధికారులు తెలిపారు. గాలులు లేకుండా వర్షం కురవడంతో అరటి, బొప్పాయి, మామిడ రైతులు ఊపిరిపీల్చుకున్నారు. అన్ని రకాల పంటలకు కొంత మేరా వర్షం మేలు చేస్తుందని రైతులు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం



కడప క్రైం, మే 18, ప్రభాతవార్త: కడపలోని వన్‌టౌన్ పీఎస్ పరిధిలో పీఎఫ్ కార్యాలయం ఎదురుగా ఉన్న డివైడర్ వద్ద మరో మోటారు సైకిల్‌ను తప్పించబోయి అదుపు తప్పి మోటారు సైకిల్ బోల్తా పడిన ప్రమాదంలో శేషం ఈశ్వరప్రసాద్(12) అనే బాలుడు మృతి చెందాడు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ సమీపంలో ఉన్న ఆర్‌పీఎస్ నగర్‌లో నివాసం ఉంటున్న శేషం వెంకటేశ్వర్లు తన కుమారుడు ఈశ్వర్‌ప్రసాద్‌తో పాటు తన సోదరుడితో కలిసి మోటారు సైకిల్‌లో ఈనెల 17న సాయంత్రం వై.ఎం.పల్లి వద్దకు వచ్చారు. తిరిగి అదే మోటారు సైకిల్‌పై వారు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే బాలుడిని రిమ్స్‌కు 108లో తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలుడు శనివారం మృతి చెందాడు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్సై రంగస్వామి తెలిపారు.

## కొత్త ప్రభుత్వం రాగానే 10117 కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ కోసం పోరాటం - యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి



రాయచోటి అర్బన్, మే 18, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర శాసనసభ చేసిన ఏపీ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యాక్ట్ 2023 చట్టం ప్రకారం 10117 కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ కోసం కొత్త ప్రభుత్వం రాగానే దర్మ పోరాటం ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వాసవీ మాత జయంతి



కమలాపురం, మే 18, ప్రభాతవార్త:
కమలాపురం పట్టణంలో వాసవీ మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు సంఘ నాయకులు అమ్మవారిశాలలో కొలువై ఉన్న వాసవీ మాతను పురవీధుల గుండా పల్లకిలో వాసవీ మాత విగ్రహాన్ని డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా దర్గా ఉరుసు

కడప వైద్యవిభాగం, మే 18, ప్రభాతవార్త:



ఘనంగా హజరత్ సయ్యద్ ఖ్వాజా మొహమ్మద్ వహీదొద్దిన్‌షా ఖాద్రి దర్గా ఉరుసు వల్లూరు మండలం గోటూరు గ్రామం వాహిద్‌నగర్‌లో ఘనంగా జరిగింది. 3 రోజుల నుంచి కార్యనిర్వాహకులు సూఫీ షా ముహమ్మద్ అబ్దుస్ సత్తార్, అల్ మారూఫ్ రౌషన్ అలీ షాఖాద్రి షుత్తారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. గురువారం దర్గాలో జెండా ఆవిష్కరణ, శుక్రవారం గంధం, ఖవ్వాలి ఊరేగింపు, శనివారం ఉరుసు కార్యక్రమం జరిగింది. ఆదివారం తహలీల్ జరుగుతుందని ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర జి.రాహుల్



బద్వేలు అర్బన్ , మే 18 ప్రభాతవార్త :
బద్వేలు మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులో ఉండే బంగారు శ్రీనయ్య హాస్పిటల్‌లో జనరల్ ఫిజిషియన్ అండ్ షుగర్ స్పెషలిస్టు డాక్టర్ జి.రాహుల్ ఆధ్వర్యంలో
ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందన్నారు. బద్వేలు ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా షుగర్, బీపీ, థైరాయిడ్ తో పాటు పలురకాల వ్యాధులకు సంబంధించి పేదలను దృష్టిలో ఉంచుకుని ఈ క్యాంపును ఏర్పాటు చేశామని ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుందన్నారు.

## ఉత్సవ విగ్రహం వితరణ

రామాపురం, మే 18, ప్రభాతవార్త:
మండలంలోని నీలకంతరావుపేట గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి గుడికి పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని వితరణ చేసిన దాతలు కంకర మిషన్ చంద్రశేఖర్‌ంరెడ్డి ఆయన సతీమణి లక్ష్మీదేవమ్మ కుమార్తెలు అనూష అనిల కశ్యప్‌రెడ్డి, యక్షిత్‌రెడ్డి శనివారం ఆంజనేయస్వామి విగ్రహం ఆ గ్రామస్థులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు గడికోట రామసుబ్బారెడ్డి, గడికోట సహదేవరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, బొల్లినేని సుబ్బరాయుడు, కొండయ్య, కాలప్ప ఆచారి వెంకటరమణ, నరసింహులు, ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కథల వల్ల సరైన మార్గంలో జీవిత ప్రయాణం..



కడప కార్పొరేషన్, మే 18, ప్రభాతవార్త: విద్యార్థులకు ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్‌ను ఈ ఏడాది కూడా నిర్వహించినట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అమీరుద్దీన్ తెలిపారు. వేసవి వినోద కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆటలు, పాటలు, కథల ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనం గురించి విద్యార్థులతో చర్చించారు. అదే విధంగా పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. సెల్‌ఫోన్ అతిగా వాడడం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించినట్లు చెప్పారు. ఆటలు సెల్‌ఫోన్లు కాకుండా మైదానంలో ఆడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి చర్చించడం జరిగిందన్నారు. కొంత మంది విద్యార్థులు కథలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అవమీరుద్దీన్, లైబ్రేరియన్ బాబ్జీ, సుబ్రమణ్యం, సిబ్బంది సుబ్బమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ



కడప వైద్యవిభాగం, మే 18, ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన, గురుపూజ మహోత్సవం శనివారం స్థానిక మున్సిపల్ మైదానం వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా జరిగింది. ఆలయ అధ్యక్షులు మర్రిపల్లి ధనుంజయ ఆచారి కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామి అమ్మవార్ల మూలవిరాట్లకు పంచభూతాభిషేకం, గణపతి పూజ, గురుపూజోత్సవం, మహా కలశ స్థాపన, మహానైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నప్రసాదం, సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సాయికుమార్, కిరణ్‌కుమార్, సాయి, సాయికుమార్, హరీష్, వెంకటేష్, వేణు, సుబ్బయ్య, వినోద్, సాయి, తరుణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వారికి విశేష పూజలు



బద్వేలు అర్బన్ , మే 18 ప్రభాతవార్త :
పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బుతి చంద్రశేఖర్, ధర్మపత్ని వసంత లక్ష్మి కుటుంబ సభ్యులు , లక్ష్మిరెడ్డి, ధర్నపత్ని స్వర్ణలత, యాదాళ్ల నాగేశ్వరరావు ధర్మపత్ని కుమారితో పాటు కొణతాలపల్లి శ్రీనివాసులు, ధర్నపత్ని వెంకటలక్ష్మి, నూకల వెంకటేష్ ధర్మపత్ని తులసి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు , భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ , పలువురు భక్తులు పాల్గొన్నారు.

# దామతుల్లా మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



రామాపురం, మే 18, ప్రభాతవార్త:
మండలంలోని కర్ణపువాండ్లపల్లెకు చెందిన దామతుల్లా బాషా శుక్రవారం ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని శనివారం దామతుల్లా బాషా పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, వెంకటరామ్‌రెడ్డి, చలమారెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



కడప వైద్యవిభాగం,
మే 18, ప్రభాతవార్త:
నగరం ఊటుకూరు చెరువు వద్ద గల భగత్‌సింగ్ కాలనీలో శ్రీశ్రీశ్రీ అవదూత కాశీనాయన కడప ఆశ్రమంలో శనివారం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. 45వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి చంద్రగిరి నారాయణ, భాగ్యమ్మ దంపతులు ఆధ్వర్యంలో సీతారామలక్ష్మణ సమేత హనుమాన్ శ్రీ అవధూత కాశీ నాయన, నవగ్రహాలకు అభిషేకం జరిపించారు. రాగి, వేపచెట్టుకు కల్యాణం జరిగింది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి నారాయణ బంధువులు, మిత్రులు, భగత్‌సింగ్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలిసి చేస్తే శిక్ష.. తెలియకుండా చేస్తే తప్పు..

## - ఘర్షనలు చేయొద్దు, ప్రోత్సహించొద్దు - ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం, మే 18, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరులో ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు కానీ, అనునాయులు కానీ అనవసరంగా ఘర్షణలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల హెచ్చరికల మేరకు ట్రబుల్ మాంగలర్స్‌ను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నామని అందులో భాగంగా అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఉంటారు తప్ప ఒక పార్టీకి సంబంధించిన వారిని చేయడం లేదన్నది రాజకీయ పార్టీ నాయకులు గ్రహించాలన్నారు. ప్రొద్దుటూరులో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు ఈ చర్య కొనసాగుతుందన్నారు. తెలిసి చేస్తే శిక్ష పడుతుందని తెలియక చేస్తే తప్పని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్, 3వ పట్టణ సీఐ వెంకటరమణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు న్యాయ సహాయాన్ని అందించేందుకే న్యాయ విజ్ఞాన సదస్సు



ముద్దనూరు, మే 18, ప్రభాతవార్త: నిరుపేదలకు, ప్రజలకు న్యాయ సహాయాన్ని అందించేందుకు న్యాయ సేవా సంస్థ పనిచేస్తుందని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జీ, జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్.భార్గవి అన్నారు. శనివారం ముద్దనూరు మండల పరిధిలోని కే.రాఘవాపురం గ్రామంలో న్యాయ విజ్ఞాణ సదస్సు నిర్వహించారు. చట్టాలపైఅవగాహణ కల్పించడానికి నేరుగా ప్రజల వద్దకు వస్తున్నామని చెప్పారు. చట్టాల గురించి తెలియకపోవడం వల్లే ప్రజలు నేరాలకు పాల్పడుతున్నారని, క్రయ విక్రయాలు,లావా దేవీలలో మోసాలకు గురవుతున్నారని తెలిపారు. గ్రామాలలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉన్న కోర్టుల వరకు వెల్లకుండా వీలైనంత వరకు రాజీ మార్గాలలో సమస్యలనుపరిష్కరించుకోవాలని సూచించారు. రెండు వర్గాల మధ్య నెలకొన్న వివదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలంటే అధిక సమయం ఖర్చుతో కూడుకున్న పని అని సాధారణప్రజలకు భారంగా ఉంటుందన్నారు. అందుకే విజ్ఞాణ సదస్సును నిర్వహించామన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మైనుద్దీన్‌సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మతదేహానికి నివాలి అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల



పీలేరు,మే 18 ప్రభాతవాం

ర్తః కలికిరి సర్పంచి రెడ్డివారి ప్రతాప్‌కుమార్ రెడ్డి వడదెబ్బకు గురై మతిచెందిన విషయాన్ని తెలుసుకుని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పట్టణంలోని రెడ్డివారిపల్లె నందు సర్పంచి ఇంటికి వెళ్లి ఆయన మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు ఉన్నారు. ఫోటోరైటఫ్ః సర్పంచి రెడ్డివారిప్రతాప్‌కుమార్‌రెడ్డి మతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి(3)

## వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు



దువ్వూరు, మే 18, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులోని అమ్మవారి శాల వీధిలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చణ, మంగళహారతి, పంచామృతాభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగేఅమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేశంగా ఆకర్శించింది. ఈ సంధర్భంగా భక్తులచే సామూహిక వాసవి వ్రతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరంవచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు, లింగం పట్టాబిరామయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు పలు రంగాలలో శిక్షణా తరగతులు



ప్రొద్దుటూరు, మే 18, ప్రభాతవార్త:

పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ స్కూల్ నందునిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా శనివారం 17మంది విధ్యార్థులకు పలు రంగాలలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయురాలు యస్.నిర్మలజ్యోతి విధ్యార్థులకునీతి కథలు బోధించారు. రచయిత జింకా సుబ్రమణ్యం విధ్యార్థుల చేత పద్యపఠనం గావించారు. గ్రంధాలయ అధ్యాపకులు జిరాఫీ చెస్, ఖో ఖో ఆటలను నేర్పించారు. విధ్యార్థులుఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, హైస్కూల్ హెడ్మాష్టర్ విద్యావతి, రెహ్మాన్ ఖాన్, సారమ్మలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు హర్షణీయం - తులసిరెడ్డి



వేంపల్లె, మే 18, ప్రభాతవార్త ః
మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుపై మాట్లాడవద్దని కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టేవిధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కోర్టు ఉత్తర్వులు వ్యక్తుల భావప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం అన్నారు. తాను పేదల పక్షం, తాను పేదల ప్రతినిధిని అని ఒకవైపు చెప్పుకుంటూ మరోవైపు ముఖ్యమంత్రి జగన్ కుటుంబ సభ్యులతో స్పెషల్ లగ్జరీ విమానంలో విదేశాలకు వెళ్లడం విడ్డూరం అని, ఇది ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు.

## ప్రజలకు పోలీసుల హెచ్చరిక



దువ్వూరు, మే 18, ప్రభాతవార్త:
రాష్ట్రంలో జరుగుతున్న పోస్ట్ పోల్(ఎలక్షన్ తరువాత) జరుగు సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సరై, ఎంతటి వారైనా సరేగొడవలు పెట్టుకుంటే వారిపై నాన్ బెయిలబుల్ కేస్‌లు రిజిష్టర్ చేసి వెంటనే రిమాండ్‌కు తరలిస్తామని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గొడవలు పెట్టుకునే వారిపైరౌడీ షీట్స్ కూడ ఓపెన్ చేసి గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో రాజకీయ పరంగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన వారిపై మరియు గ్రూప్‌అడ్మిన్‌పైప తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దయచేసి ఎవ్వరూ కూడ గలాటాలు, గొడవలు పెట్టుకోవద్దు అని ఏదైన సమస్యలు ఉంటే పోలీస్‌స్టేష్‌కు సంప్రదించాలన్నారు.

## 50% సబ్సిడీతో పచ్చి రొట్టె ఎరువులు

అట్లూరు,మే 18,ప్రభాతవార్త:
మండలానికి ఖరీఫ్ సాగుకు పంట సంవత్సరం కాలానికి 55 క్వింటాళ్లు జీలగలు,20 క్వింటాళ్లు జనుములును 50% శాతం సబ్సిడీతో రాయితీపై రైతులకు అందించుటకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందనీ కావలసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకము ఆధార్ కార్డుతో సంబంధిత రైతు భరోసా కేంద్రం లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య తెలిపారు.జిలగలు 10 కేజీలు 880 రూపాయలు రాయితీ ఫోను 440 రూపాయలు,జనములు 10 కేజీలు 880 రూపాయలు,50% సబ్సిడీ పోను 440 రూపాయలు రైతు భరోసా కేంద్రాల్లో రైతుల సబ్సిడీ వాటా ఫోను ఆర్ బి కే సిబ్బందికి చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని రైతు భూమిని బట్టి గరిష్టంగా 50 కేజీల వరకు సబ్సిడీతో పొందవచ్చునని ఆయన తెలిపారు.

## ఘర్షణలకు దిగితే కేసులు నమోదు చేస్తాం

కొండాపురం, మే 18, ప్రభాతవార్త ః
రాష్ట్రంలో ఎన్నికల తరువాత జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ఎవరైనా ఘర్షణలకు దిగితే కేసులు నమోదు చేస్తామని కొండాపురం ఎస్సై యోగేంద్ర తెలిపారు. కవ్వింపులకు పాల్పడవద్దని, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయవద్దని ఆయన సూచించారు. ఎవరైనా అతిక్రమిస్తే ఘర్షణలకు దిగిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాజకీయ పరంగా పోస్టులు పెడితే సామాజిక మాధ్యమాలకు సంబంధించి ఆయా గ్రూపుల అడ్మిన్లపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుస్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## మండలానికి సబ్సిడీపై జీలిగలు మంజూరు

దువ్వూరు, మే 18, ప్రభాతవార్త: మండలంలోని కేసీ కాలువ ఆయకట్టు అలాగే కుందూ నది తీర ప్రాంతంలో ఉన్న రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్టె ఎరువులు అయిన జీలిగలు,పెసలు సబ్సిడీపై మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. మండలానికి ప్రస్తుతం 450క్వింటాళ్ల జీలిగలు, 8క్వింటాళ్ల పెసలు,మంజూరైనట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో వరి సాగు చేసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకొని దగ్గరలోని రైతు భరోసాకేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. జీలిగలు క్వింటాల్ ధర 8800 రూపాయలు కాగా 50శాతం రాయితీ పోను రైతు వాటాగా4400రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే పిల్ల పెసరలు ప్రభుత్వ రాయితీ పోనూ రైతు వాటాగా 6700 రూపాయలు చెల్లించాలన్నారు. కేవలం వరి సాగు చేసే రైతులకుమాత్రమే వీటిని సరఫరా చేస్తారని జీలిగలు సాగు చేయడం వల్ల నేల సేంద్రీయ దర్పనం పెరుగుతుందని అలాగే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి సూక్ష్మ పోషకాలుఅందుతాయన్నారు. వరిని సాగు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే......

## రైతులకు సబ్సిడీ వేరుశనగ, పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

రాయచోటి, మే 16:-
జిల్లాలోని రైతులకు సబ్సిడీపై వేరుశనగ మరియు పచ్చిరొట్టె ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్నమయ్య జిల్లాలోని రైతులందరికీ 40% సబ్సిడీపై వేరుశనగ, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జనుము 2578 క్వింటాళు ,, జీలుగ 2492 క్వింటాళ్లు, పిల్లిపెసర 76 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. వేరుశనగ కె-6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణీ 18046 క్వింటాళ్లు, టిసిజిఎస్900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 క్వింటాళ్లు జిల్లాకు వచ్చాయన్నారు. రైతులందరూ తమ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి కావాల్సిన విత్తనాలు ఎంపిక చేసుకొని తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని మండల వ్యవసాయాధికారులు మరియు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఈ విషయాన్ని రైతులకు తెలియజేసి రైతుల పేర్లు నమోదు చేయాలన్నారు.

## తొండూరు జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు

తొండూరు, మే 18, ప్రభాతవార్త ః
తొండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలలో బోధన ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎయిడ్స్ వ్యాధితో జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం.....

### .... జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టిబి అధికారి

రాయచోటి మే 17:
ఎయిడ్స్ వ్యాధితో తమ జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ నెల 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించబడుతుందని జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈనెల 19న రాయచోటిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "ప్రేమ మరియు సంఘీభావం తో మనందరం గుర్తుంచుకుందాం, మనందరం నయం చేసుకుందాం" అనే థీమ్ తో ఈ కార్యక్రమం పై అవగాహన

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



పులివెందుల రూరల్, మే 18, ప్రభాతవార్త ః
పులివెందులలోని అమ్మవారిశాలలో శనివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉభయదారులచే హోమాలు నిర్వహించి మూలవిరాట్‌లను పలు రకాల పుష్పాలు, నగలతో అలంకరించి భక్తులకు దర్శింపచేశారు. అమ్మవారితులాభారం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తాదులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



పులివెందుల, మే 18, ప్రభాతవార్త
శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల సబ్‌డివిజన్ పరిధిలో హింసాత్మక చర్యలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు. శనివారం పులివెందులలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎవరైనా ఘర్షణలకు దిగితే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ర్యాలీలు, బాణసంచా పేల్చడం, మెరవణిలు కూడా అనుమతి తీసుకోవాలని నిర్వహించుకోవాలని తెలిపారు. రౌడీషీటర్లు, అసత్య ప్రచారాలు చేసే వారిపై గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రతి ఒక్కరి కదలికలు పరిశీలిస్తున్నామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పదే పదే ఎవరైనా ఘర్షణలకు దిగుతూ ఉంటే పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. ఇతరులను విమర్శించే విధంగా, రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయవద్దని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు శంకర్‌రెడ్డి, బాలమద్దిలేటి, పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనానికి 30 గంటలు



తిరుమల,
తిరుమల క్షేత్రం భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. శ్రీవారి ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, లడ్డూప్రసాద కేంద్రం, అన్నప్రసాద భవనం, బస్టాండ్ ప్రాంతాల్లో ఈ రద్దీ అధికంగా కనిపిస్తోంది. కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య కూడా బాగా పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరి పార్క్‌లోని షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయి క్యూలైన్ కృష్ణతేజ మీదుగా రింగ్‌రోడ్డులో శిలాతోరణం వరకు దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల మేరకు వ్యాపించింది.కాటేజీల కోసం, తలనీలాల సమర్పణకు ఎక్కువ సమయం పడుతోంది. సందర్శనీయ ప్రదేశాలైన పాపవినాశనం, శ్రీవారిపాదాల ప్రాంతాల్లో రద్దీ నెలకొంది.అలిపిరి చెక్‌పాయింట్‌లోనూ వాహనాలు భారీగా నిలిచిపోవడంతో తనిఖీలను వేగవంతం చేశారు.


వర్షంతో పెరిగిన చలి

తిరుమలలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లగా మారింది. మధ్యాహ్నం తర్వాత భారీ వర్షం కురవడంతో దర్శనం కోసం చంటిబిడ్డలతో వచ్చినవారు, వృద్ధులు అగచాట్లు పడ్డారు. శ్రీవారి ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, కాటేజీలు, రోడ్లు జలమయమయ్యాయి. సాయంత్రం శేషాచల కొండలు తెల్లటి మేఘాలతో కనువిందు చేశాయి. వర్ష ప్రభావంతో తిరుమలలో చలితీవ్రత పెరిగింది. సాయంత్రం కాసేపు చినుకులు పడడంతో వాతావరణం చల్లబడింది.

## వేడుకగా శ్రీ పద్మావతీ పరిణయోత్సవాలు

తిరుమల, 2024 మే 18: తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరాయి.పరిణయోత్సవంలో రెండవ రోజైన శనివారం వైశాఖశుద్ధ దశమి. ఇదే అసలు అలనాటి ముహూర్తదినమని పురాణాల ద్వారా తెలుస్తోంది. కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవంలో రెండవ రోజు ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఇందులో భాగంగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీ మలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి వేంచేపు చేయగా, వెంట స్వర్ణ పల్లకీలో శ్రీదేవి మరియు భూదేవి అనుసరించారు. మొదటిరోజు మాదిరే శ్రీవారికి, అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలమాలలు మార్చడం, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు చేపట్టారు. ఈ కొలువులో భూపాల, వసంత, శంకరాభరణం, మలయమారుతం, మధ్యమావతి, యమునా కల్యాణి, నీలాంబరి రాగాలను సుమధురంగా ఆలపించారు. తరువాత హరికథ, నృత్యం, పురాణం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు.







## అన్నదానం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రొద్దుటూరు, మే 18, ప్రభాతవార్త:
అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం సాతుపల్లి గ్రామంలోని స్వర్గీయ నేతగానిచెన్నయ్య 8వ వర్ధంతి సంధర్భంగా ఆయన పెద్ద కుమారుడు బాలచంద్ర ప్రొద్దుటూరు పట్టణంలోని మదర్‌థెరిస్సా సేవా వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. అలాగే ప్రొద్దుటూరులోని నాలుగు నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మాతృదేవోభవఅనాథ వృద్ధాశ్రమంలో 120మంది వృధ్ధులకు అన్నదాన కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వికసిత ఫౌండేషన్‌అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి మరియు అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ కడప జిల్లా జనరల్ సెక్రటరీ సుధామణిలు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూఎంతోమంది అనాథలకు సేవ చేస్తున్నటువంటి అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యుల సేవలను కొనిఆడారు. ముందుగా అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులు ఎక్కడో కువైట్ దేశంలో ఉన్న కూడ తెలుగు రాష్ట్రాలలో దాదాపుగా ఒక కోటి రూపాయలు పైచిలుకు ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనిఆడారు.

## తెలంగాణ ఈఏపిసెట్‌లో మదనపల్లె విద్యార్థికి రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్



మదనపల్లెక్రైం, మే 18 ప్రభాతవార్త :
తెలంగాణ ఈఏపిసెట్‌లో అన్నమయ్యజిల్లా మదనపల్లె విద్యార్థిని అలూరి ప్రణీత రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించింది. తెలంగాణ ఈఏపిసెట్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ సొసైటికాలనీలో కాపురం ఉన్న డాక్టర్ ఆలూరు శ్రీకర్, కళ్యాణ్‌ల ప్రోత్సాహంతో మదనపల్లె, విజయవడాలో చదివి తెలంగాణ రాష్ట్రంలో ఈఏపిసెట్ రాసినట్లు తెలిపారు. అక్కడి ప్రభుత్వం ఫలితాలు విడుదల చేయడంతోన ఫస్ట్ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. అయితే గుండెవైద్య నిపుణులు కావాలని తన ఆశయం అని విద్యార్థిని తెలిపారు. ఈ విద్యార్థినిని ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ రీజనల్ ఇన్‌చార్జ్ పి.శ్రీధర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని చైతన్యస్కూల్‌స్థాయినుండే అకడమిక్స్ సి.బ్యాచ్ ప్రోగ్రాం, ఉపాధ్యాయుల సహకారంతో ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. ప్రణీతిని ఏజిఎం సురేష్, మేనేజ్‌మెంటు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు, మే 18, ప్రభాతవార్త: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తనయుడుమహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరురోడ్‌లోని అన్వర్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా సుమారు 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోచల్లా రవిశంకర్ యాదవ్, సీతంపల్లి రమణ, ప్రసాద్, నల్లం రవిశంకర్, యేసునాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పై ఆధారాలు లేని విమర్శలు కామిశెట్టి బాబుకు తగదు




ప్రొద్దుటూరు, మే 18, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డిపై ఆధారాలు లేని విమర్శలు చేయడం కామిశెట్టి బాబుకు తగదనిటీడీపీ నాయకులు రామ సంజీవరెడ్డి, ఆవుల దస్తగిరయ్యలు కోరారు. శనివారం స్థానిక టిబి రోడ్డులోని టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
కామిశెట్టి బాబు స్థాయి తెలుసుకొని విమర్శలు చేయాలన్నారు. గత ఎన్నికల్లో టిడిపి ఇంచార్జ ప్రవీణ్‌కుమార్ రెడ్డి వైసీపీకి మధ్ధతు తెలపాలని తమకు ఎవరికి చెప్పలేదని స్పష్టంచేశారు. దాదాపు 2 నెలల క్రితం వరకు వైసీపీలో కొనసాగిన కామిశెట్టి బాబుకు టిడిపి విధివిధానాలు తెలియవన్నారు. గతంలో టిడిపి ఓటమి తర్వాత పార్టీని వీడిన ఆయన,ప్రస్తుతం టిడిపి అధికారంలోకి వస్తుందని తెలిసే తిరిగి పార్టీలో చేరారని వివరించారు. ప్రవీణ్ టిడిపికి వ్యతిరేకంగా పనిచేస్తే వరదరాజుల రెడ్డి, కొండారెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ప్రవీణ్ గత 4సంవత్సరాలుగా పార్టీ కోసం నిస్వార్ధ సేవ చేశారని గుర్తు చేశారు. ఇకపై ప్రవీణ్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# వైభవంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు

### కన్నుల పండుగగా వాసవిమాతకు పంచామృతాభిషేకం
### అమ్మవారి గుడి ఉత్సవంలో పాల్గొన్న పలువురు భక్తులు







బద్వేలు అర్బన్ , మే 18 ప్రభాతవార్త :
శ్రీమత్కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు , సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, జాయింట్ సెక్రటరీ సగళా సురేష్‌బాబు, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్‌ప్రెసిడెంట్లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో వేకువజామునే వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య వాసవిమాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలు, పండ్ల రకాలతో వైభవంగా పంచామృతాభిషేకంతో పాటు కుంకుమార్చన పలురకాల విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. పలువురు శాశ్వత ఉఉభయదారులతో వాసవిమాతకు విశేషంగా అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. వాసవిమాత జయంతి సందర్భంగా బద్వేలు పట్టణ పరిసర ప్రాంతంలో పలువురు వైశ్యులు విశేష సంఖ్యలో తరలివచ్చి వాసవిమాత అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. అలాగే రాత్రి సామూహిక కుంకుమార్చన, గుడి ఉత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కొలిశెట్టి నాగరాజ మనవడు తారక్ జన్మదినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక అన్న ప్రసాద
కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం పలువురు భక్తులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మితో పాటు పలువురు మాట్లాడుతూ స్త్రీలోని ఆత్మీయత, అనురాగం, సౌమ్యానికి, త్యాగ గుణానికి, పవిత్రతకు నిలువెత్తు నిదర్శనం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అన్నారు. వాసవిమాత జయంతి ఉత్సవాలను గత మూడు రోజులపాటు జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు.
ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులతో అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని, సంతానం,వ్యాపారం, పాడిపంటలు, ఆరోగ్యంలాంటివి వారికి కలగాలని ఆకాంక్షించారు. బద్వేలు అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ కమిటి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, యాదాళ్ల క్రిష్ణమూర్తి, ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, పత్తి నరసింహ,ఏ.వి.రమణయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ,ఆర్యవైశ్య మహిళలు పత్తి వరలక్ష్మి, వల్లంకొండు ధనలక్ష్మి, పబ్బతి వసంత లక్ష్మి, శ్రీదేవి, తులసి ఇందుమతి, బచ్చు పార్వతమ్మ, నాగలక్ష్మి, వనితా క్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, పెసలశ్రీవాణి, యువజన సంఘం కమిటి, ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి శాలలో చండీ హోమం



ప్రొద్దుటూరు అర్బన్, మే 18, ప్రభాతవార్త:
స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శనివారం వాసవీమాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారి మూలవిరాట్‌కు విశేశంగా పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. అమ్మవారిని ఉత్సవమూర్తిని పట్టువస్త్రాలు,బంగారు ఆభరణాలతో బెంగుళూరు నుంచి తెప్పించిన గజమాలలతో సుందరంగా తీర్చి దిద్దారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. లోకకళ్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్రహోమం, చండిహోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతిగా పట్టువస్త్రాలు, హోమ, పూజాద్రవ్యాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించి తమను కాపాడమని, కోరికలు నెరవేర్చమని శరణువేడారు. అమ్మవారి మూలవిరాట్‌ను వజ్రపు చీర, కిరీటంతో అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం 102 మంది ఆర్యవైశ్య సుహాసినులు లక్షకుంకుమార్చనను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి
రామమోహణ రావు, కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

## శేష వాహణంపై అగస్త్యేశ్వర స్వామి



ప్రొద్దుటూరు అర్బన్, మే 18, ప్రభాతవార్త:
శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న వార్శిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శనివారం స్వామి వారికిమహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం మండప స్థిత దేవతలకు పూజలు, దీక్షా నిత్యోపాసన హోమములు, నిత్య బలిహరణగ్రామోత్సవం కార్యక్రమములు, సాయంత్రం మండప స్థిత దేవతలకు పూజలు, దీక్షా నిత్యోపాసన హోమములు, నిత్య బలిహరణ శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి వారికి శేష వాహణంపై ప్రొద్దుటూరు పుర వీధులలో ఊరేగింపు, సాంస్కృతిక పరంగా స్థానిక ప్రొద్దుటూరు శ్రీ పాండురంగ సాయి, కాశినాయన మౌన స్వామి భజన బృందంవారిచే తాళాల భజన కార్యక్రమాలను ఘనంగా ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పాఠశాల గురువు, విధ్యార్థులచే ఘనంగా జరిగాయి.

## ఘర్షణలకు దిగినా,ప్రేరేపించినా కఠిన చర్యలు



రాజుపాళెం,మే18,ప్రభాతవార్త
.మండలంలో ఎక్కడైనా ఎవరైనా ఘర్షణలకు దిగినా,వాటికి ఇతరులను ప్రరేపించినా చట్టపరమైన చర్యలు తీసుకొనటంతోపాటు కఠిన చర్యలు తప్పవని యస్ఐ తులసినాగప్రసాద్ హెచ్చరించారు.ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను అందరు పాటించాలని గ్రామాలలో ప్రశాంతతను భంగం కల్గించాలని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా,గొడవలను సృష్టించినా ఇతరులను ప్రేరేపించినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.పచ్చనిపల్లెల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి,అందరు బందుమిత్రులవలే కలిసి మెలసి ఉండాలని కోరారు.

## ప్రమాదవశాత్తు ఉపాధిహామి కూలీ మృతి



రాజుపాళెం,మే18,ప్రభాతవార్త.
మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు(62) అనే ఉపాధిహామి కూలీ ప్రమాదవశాత్తు శనివారం మృతిచెందాడు.ఈవిషయమై ఏపిడి ఆనంద్,ఏపిఓ లక్ష్మీనారాయణ ఆయన మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబంను దురదృష్టం వెంటాడినదని చెప్పవచ్చు రోజు మాదిరిగానే ఉపాధిహామి పనులకు వెళ్ళ క్రమంలో శనివారం ఉదయం మృతుడు పనిప్రదేశంనకు వెళ్ళుటకు ట్రాక్టరులో వెళ్ళుతున్న సమయంలో క్రిందపడి తలకు బలమై గాయాలు తగిలి మృతిచెందాడు.దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.మృతిడికి భార్య పిల్లలు ఉన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్‌క్యాంప్

కొండాపురం, మే 18, ప్రభాతవార్త ః
కొండాపురంలో గ్రంథాలయంలో నాలుగు రోజులుగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి ఎం.వరలక్ష్మి తెలిపారు. శనివారం గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు, పద్యాలు చెప్పారు. క్యారమ్స్, ఇతర పాటలు నేర్పించారు. జూన్ 7వ తేదీ వరకు ఈ క్యాంప్ ఉంటుందని ఆమె వివరించారు.

### శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి
## తిరుణాలపై విస్తృత ప్రచారం

- గాలివీడు మండలంలో తిరుణాల కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం



గాలివీడు, మే 18(ప్రభాతవార్త):
ఈ నెల 23న జరగనున్న సంబేపల్లెలోని శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి తిరుణాలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. శనివారం గాలివీడు మండలంలో అమ్మవారి భక్తులు తిరుణాల కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించి తిరుణాలకు ఆహ్వానించారు. తిరుణాల కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అమ్మవారి సేవకులు కోరారు.

## నేటి నుంచి ఉలవల గంగమ్మ జాతర

పీలేరు, మే 18 ప్రభాతవార్తః
మండలంలోని తలపుల పంచాయతీలోని శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ జాతర నిర్వహణకు చాటింపు వేసినటుల ఆలయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ వెంకటరమననాయుడు శనివారం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు-ఉస్తికాయలపెంట మార్గంలోని తలపుల సమీపంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ తల్లి కుల మతాలకు అతీతంగా కోరిన కోర్కెలు తీరుస్తుందని అన్నారు. ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి 21వ తేదీ మంగళవారం వరకు ఆలయ పూజారి గణేష్‌రాజు ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ, ప్రత్యేక పూజలతో జాతరను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో ఈజాతరలో పాల్గొని అమ్మవారి కపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులువై.సాగర్‌రెడ్డి, జె.హరినాధనాయుడు, మల్లికార్జుననాయుడు, ఆలయ పూజారి గణేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి సర్పంచి రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మృతి బాధాకరం

పీలేరు, మే 18 ప్రభాతవార్తః
నియోజకవర్గంలోని కలికిరి మండలం కలికిరి సర్పంచి ప్రతాప్‌రెడ్డి మే 05న వడదెబ్బకు గురై చెన్నై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మతిచెందారు. ఈవిషయం తెలుసుకున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి , నియోజకవర్గ తెదేపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, తనూజారెడ్డి లు పట్టణంలోని రెడ్డివారిపల్లెలో ఆయన స్వగహానికి వెళ్లి రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపాకు ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందించిన సేవలు , కలికిరి పట్టణ అభివద్ధికి చేసిన కషి మరువలేనివని మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం వారి కుటంబ సభ్యులను ఓదార్చారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



**ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, తనూజారెడ్డి**